క్లుప్తంగా

టీపీసీసీ చీఫ్‌ను కలిసిన సీతారాములు



మహేష్ కుమార్ గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీతారాములు

కొత్తగూడెంరూరల్: తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను టీపీసీసీ సభ్యుడు నాగ సీతారాములు శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

జూలూరుపాడు: రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఎంపీడీఓ డి.కరుణాకర్‌రెడ్డి గ్రామ పంచాయతీల్లో పర్యటించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, వెలుతురు తదితర వంటి సౌకర్యాలను పరిశీలించి, పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ టి.తులసీరామ్, జీపీ సెక్రటరీలు, పాల్గొన్నారు.

చర్యలు తీసుకోండి

పాల్వంచరూరల్: బంద్రుగొండ గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళల వద్ద రూ.80వేలు అప్పు తీసుకున్న కృష్ణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, బాధిత మహిళలు కలిసి ఐకేపీ కార్యాలయంలో ఏపీఓ రాంబాబుకు ఫిర్యాదు చేశారు. మహిళలను మోసం చేసిన అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

స్కాలర్‌షిప్ అందజేత

పాల్వంచ: పదో తరగతిలో ఎక్కువ గ్రేడ్‌లు సాధించిన విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్ అందించారు. శుక్రవారం స్థానిక పాత పాల్వంచ హైస్కూల్‌లో వంగళ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున అందించారు. హెచ్ఎం పద్మలత, ఫౌండేషన్ సభ్యులు షేక్.అబ్దుల్ జలీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీనియారిటీని అమలు చేయాలి

పాల్వంచ: విద్యుత్ సంస్థలో పదోన్నతుల విషయంలో మెరిట్ కం సీనియారిటీని కాకుండా కాన్వికేషన్ సీనియారిటీని అమలు చేయాలని ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు కోరారు. శుక్రవారం స్థానిక కేటీపీఎస్ 5, 6 దశల కర్మాగారంలో సీఈ ఎం.ప్రభాకర్‌రావును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు సీనియారిటీని పరిగణలోకి తీసుకునే విధంగా యాజమాన్యంను కోరాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ రామదాసు, కూరపాటి రమేష్, వరికుటి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



వెంకన్నకు నగదు అందజేస్తున్న సంపత్‌కుమార్

పాల్వంచరూరల్: భారీవర్షాల కారణంగా లొద్దిగండివాగు పొంగి పొర్లడంతో ఉల్వనూరు గ్రామంలో ఇల్లు, మెడికల్‌షాపు మునిగిపోయిన బాధితుడు కొయిల వెంకన్నకు శుక్రవారం పాల్వంచ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నిర్వాహకులు జిల్లా ఔషధ తనిఖీ అధికారి సీహెచ్.సంపత్‌కుమార్ చేతులమీదుగా రూ.43వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మేదరమెట్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల లక్ష్మణాచారి, సభ్యులు రావెళ్ల రవి, పద్దం నర్సింహారావు, గొగుల వెంకన్న, గుండా సత్యనారాయణ పాల్గొన్నారు.

అర్హత లేని ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోవాలి

పాల్వంచ: అర్హత లేని ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోవాలని, నవభారత్ శేఖరం బంజరలో నాలుగేళ్ల బాలుడిని ప్రాణాలు బలిగొన్న ఆర్ఎంపీ వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు, స్థానికులు ఇస్లావత్ అనిల్ నాయక్, గుగులోతు రవి డిమాండ్ చేశారు. శుక్రవారం డీఎంహెచ్ఓ భాస్కర్ నాయక్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హత లేని వ్యక్తులు ఆర్ఎంపీలుగా చలామణి అవుతున్నారని, అనేక ల్యాబ్‌లు వెలిసాయని, మందులు వారే అధిక ధరలకు అమ్ముతున్నారని వీటిపై దృష్టి సారించాలన్నారు. డాక్టర్ పనులు చేపట్టడం ఫ్యాషన్ అయిపోయిందని వాపోయారు. కార్యక్రమంలో తేజావత్ వెంకట్, భూక్యా మురళి, ధరావత్ కార్తీక్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీలో ప్రవేశాలకు చివరి అవకాశం

- రేపటితో ముగియనున్న దోస్త్ ఆన్‌లైన్
- ఫలించిన స్పెషల్ డ్రైవ్
- సౌకర్యాల పెంపుపై దృష్టి సారించిన నూతన అధ్యాపకులు



ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల

ఇల్లెందురూరల్: డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం ఉన్నత విద్యాశాఖ రూపొందించిన దోస్త్ ఆన్‌లైన్ ప్రక్రియ రేపటితో ముగియనుంది. ఫేజ్–1, 2, 3 మూడు దఫాలుగా ఆన్‌లైన్‌కు అవకాశం కల్పించారు. ఇంజనీరింగ్, మెడిసిన్ ప్రవేశాల ప్రక్రియ తుది దశకు చేరడంతో అక్కడ అవకాశం లభించిన వారి కోసం ఆగస్టు 2వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది.

కానీ చాలా వరకు ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశాలు నామమాత్రంగా ఉండటంతో స్పెషల డ్రైవ్‌ను సెప్టెంబర్ 8వ తేదీ వరకు పొడిగించింది.

పూర్వ వైభవం దిశగా..

ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ తెలుగు, ఇంగ్లిష్ మీడియం, బీఏ కంప్యూటర్స్, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ బీజెడ్‌సీ, బీజెడ్‌సీఎస్, బీఎస్సీ ఎంపీసీ, ఎంపీసీఎస్ కోర్సులు ఉన్నాయి. అనుభవం, అంకితభావం కలిగిన ప్రిన్సిపాల్‌గా రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న చిన్నప్పయ్య ఇటీవల బదిలీ ప్రక్రియలో భాగంగా ఇల్లెందు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు. పాల్వంచ డిగ్రీ కళాశాలను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఆయన వనరులు పుష్కలంగా ఉన్న ఇల్లెందు డిగ్రీ కళాశాలను సైతం అంతే స్థాయిలో అభివృద్ధి చేసి పూర్వవైభవం దిశగా అడుగులు వేయిస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

దోస్త్ ప్రవేశాలలో పురోగతి

నామమాత్రంగా ప్రవేశాలు కలిగి ఉన్న ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గడిచిన నెల రోజులుగా స్పెషల్ డ్రైవ్‌లో ప్రవేశాల సంఖ్య పెరిగింది. వివిధ కళాశాలల నుంచి బదిలీపై వచ్చిన అధ్యాపకులు ఒకవైపు తరగతులు నిర్వహిస్తూనే విద్యార్థుల సంఖ్యపై దృష్టిసారించారు. అంతేకాకుండా సెప్టెంబర్ 8వ తేదీతో గడువు ముగుస్తున్నందున మరో 30 మంది ప్రవేశాలు పొందే అవకాశం ఉందని అధ్యాపకులు చెబుతున్నారు.

సౌకర్యాలపై దృష్టి..

ప్రస్తుతం ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనుభవం ఉన్న అధ్యాపకులు, సువిశాలమైన మైదానం, భవన సముదాయం, ల్యాంగ్వేజ్ ల్యాబ్, జిమ్, ప్రొజెక్టర్, గ్రంథాలయం వంటి సౌకర్యాలు ఉన్నాయి. వాటిని మెరుగుపర్చడంతోపాటు విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా అధ్యాపకులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. విద్యార్థుల ప్రవేశాలపై తీవ్ర ప్రభావం చూపుతున్న బస్సు సౌకర్యం, కళాశాల ఎదుట బస్టాప్ కోసం యాజమాన్యం ప్రత్యేక దృష్టిసారించింది. ఇప్పటికే ఆర్టీసీ కొత్తగూడెం, ఇల్లెందు డిపోల మేనేజర్లను కలిసి వినతిపత్రాలు అందజేసింది.

కళాశాలకు పూర్వ వైభవం తెస్తాం



కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలు సంఖ్య ఆశాజనకంగా ఉంది. 8వ తేదీతో దోస్త్ గడువు ముగుస్తుంది. ఏజెన్సీ విద్యార్థులు కళాశాలను సద్వినియోగం చేసుకోవాలి. అనుభవం కలగలిసిన అధ్యాపకుల సహకారంతో కళాశాలకు పూర్వవైభవం తెచ్చేందుకు శ్రమిస్తాం. – చిన్నప్పయ్య, ప్రిన్సిపాల్, ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా..



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కూనంనేని

సుజాతనగర్: కొత్తగూడెం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గరీబ్‌పేట గ్రామ పరిధిలో శుక్రవారం సుమారు 60 కుటుంబాలు సీపీఐ, అనుబంధ ప్రజా సంఘాల్లో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు. ప్రజలకు తాగునీరు, అంతర్గత రోడ్లు, డ్రెయినేజీలు, విద్య, వైద్యం, విద్యుత్ వంటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే సాబీర్ పాషా, సలిగంటి శ్రీనివాస్, భూక్యా దస్రు, కంచర్ల జమలయ్య, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, భూక్యా శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, బి.రాంబాబు, గణేష్‌చారి, రాములు, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లెందు: పేదల ఆరోగ్యం కోసం దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ ఏర్పాటు చేశారని, ఈ ప్రభుత్వం కూడా పేదల ఆరోగ్యం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 104 మంది లబ్ధిదారులకు రూ.64 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ జానీపాషా, డానియేల్, పులి సైదులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించండి..

ఇల్లెందు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి నాలుగు నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణం విడుదల చేయాలని మాస్‌లైన్ అనుబంధ ఇఫ్టూ సంఘం కోరింది.

శుక్రవారం ఇల్లెందులోని ఎమ్మెల్యే కోరం కనకయ్యను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసిన సంఘం నేతలు యాకుబ్‌షావలీ, మల్లెల వెంకటేశ్వర్లు, పాయం వెంకన్న వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి త్వరలో సమస్య పరిష్కారం అవుతుందన్నారు.

వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న జీఎం జాన్‌ఆనంద్

ఇల్లెందు: వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఇల్లెందు ఏరియా 2024–25 వార్షిక క్రీడా పోటీలను జీఎం జాన్‌ఆనంద్ ప్రారంభించారు. శుక్రవారం ఇల్లెందులోని సీఈఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని తెలిపారు. ఇల్లెందు ఏరియాకు నూతనంగా కేటాయించిన బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడా సామగ్రిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

9నుంచి సింగరేణి క్రీడాపోటీలు..

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం, అనుబంధ మైదానాల్లో ఈనెల 9వ తేదీ నుంచి 30వ తేదీ వరకు సింగరేణి కార్పొరేట్ ఏరియా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విభాగం ఆధ్వర్యాన క్రీడాపోటీలు జరగనున్నాయని జీఎం పర్సనల్ (వెల్ఫేర్ అండ్ ఆర్సీ) సామ్యేల్ సుధాకర్ శుక్రవారం తెలిపారు. ఆసక్తి ఉన్న ఉద్యోగులు సంబంధిత విభాగం అధికారి అనుమతితో హాజరు కావాలని సూచించారు. విజేతలను రీజియన్, కంపెనీ స్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు.

సేవలను గుర్తించాలి

కొత్తగూడెంఅర్బన్: వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం ప్రకాష్‌నగర్‌లో పోటెత్తిన వరదలలో చిక్కుకున్న 9 మంది వరద బాధితులను ప్రాణాలకు తెగించి కాపాడిన సుభాన్ త్యాగానికి సరైన గుర్తింపు లేకుండా పోయిందని జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండీ.యాకూబ్‌పాషా శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విఫలమైన చోట సుభాన్ తన ప్రాణాలను పణంగా పెట్టి తొమ్మిది మంది ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు. కనీసం అధికారులు కానీ, స్థానిక మంత్రులు కానీ స్పందించక పోవటం బాధాకరమని తెలిపారు.

ఓటరు జాబితాపై సమీక్ష

ఇల్లెందురూరల్: ఫొటో ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని ఎంపీడీఓ ధన్‌సింగ్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఓటరు జాబితాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ.. వర్షాల కారణంగా శుక్రవారం ప్రదర్శించాల్సిన ఓటరు జాబితా 13వ తేదీకి వాయిదా వేసినట్లు తెలిపారు. ఇప్పటికే కొన్ని గ్రామపంచాయతీలు ఓటరు జాబితాను సిద్ధం చేసినప్పటికీ మరోసారి సరిచూసుకోవాలని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న పంచాయతీలలో ఆన్‌లైన్ చేయడానికి ముందు తప్పులు లేకుండా చూడాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి అన్ని సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సీపీఎం నాయకుడు ‘రుద్రరాజు’ మృతి

సింగరేణి(కొత్తగూడెం): సీపీఎం నాయకుడు రుద్రరాజు సత్యానారాయణరాజు (97) మృతి తీరని లోటని, ఆ పార్టీ జిల్లా జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో రుద్రరాజు మృతికి ఆపార్టీ జిల్లా కమిటీ సంతాపాన్ని ప్రకటించింది. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కాచిచల్లార్చిన నీటినే తాగాలి..



పాల్వంచరూరల్: గిరిజనులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

జూలూరుపాడు: వర్షాకాలంలో తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని జూలూరుపాడు పీహెచ్‌సీ డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రజలకు సూచించారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మాచినేనిపేటతండాలో వైద్యశిబిరం నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

మాట్లాడుతూ.. జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లనొప్పులు, దీర్ఘకాలిక వాధులతో బాధపడుతున్న వారికి వైద్యసేవలు అందించడం జరిగిందన్నారు. కలుషితమైన నీరు తాగొద్దని, కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రత్నకుమార్, హెచ్‌వీ ప్రియదర్శిని, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, ఏఎన్ఎం రూన్సీరాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గొత్తికోయలకు వైద్యపరీక్షలు

పాల్వంచరూరల్: మండల పరిధి పాండురంగాపురం శివారు ఉల్వనూరు పీహెచ్‌సీ హ్యాబిటేషన్ పరిధి రాజీవ్‌నగర్ కాలనీలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. 41మంది గొత్తికోయ గిరిజనులకు వైద్యపరీక్షలు నిర్వహించగా, నలుగురికి జ్వరలక్షణాలు ఉండటంతో రక్తపరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. హెల్త్‌సూపర్‌వైజర్ బీమాసింగ్, ఆరోగ్య కార్యకర్త రామిరెడ్డి, ఆశ కార్యకర్త ఉమ పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడేది ‘బీఎంఎస్’ మాత్రమే



మాట్లాడుతున్న మాధవనాయక్

సింగరేణి(కొత్తగూడెం): పదవులు ఉన్నా, లేకున్నా సింగరేణి కార్మికుల సమస్యల సాధనకు పోరాడేది బీఎంఎస్ మాత్రమేనని సంఘం జాతీయ కార్యదర్శి మాధవనాయక్ అన్నారు. కోల్ ఇండియా, సింగరేణిలో కార్మికుల డిమాండ్ల పరిష్కారానికి ఏబీకేఎంఎస్, బీఎంఎస్ ఆధ్వర్యాన చేపట్టిన జాగరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొత్తగూడెం సెంట్రల్ వర్క్‌షాపులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి నెలలు దాటుతున్నా గుర్తింపు పత్రం సాధించని నాయకులు కార్మికుల సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. కోలిండియాలోని అనుబంధ కంపెనీల మాదిరిగా సింగరేణిలో కూడా యూనియన్ సభ్యత్వ ధృవీకరణ సమోదు, చెక్ అఫ్ సిస్టమ్, ఐఆర్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు సైతం పీఎల్ఆర్ బోనస్ చెల్లించాలని, సీఎంపీఎఫ్ పెట్టుబడిలో అవినీతిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కృష్ణారెడ్డి, బి.రాంసింగ్, ఊట్ల గణేష్, సంగం చందర్, ఎం.శ్రీనివాస్, వై.వీరయ్య, వీరకుమార్, అల్లి ప్రకాశ్‌రావు, కె.రాజమౌళి పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం..



మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న సింగరేణి డైరెక్టర్లు

సింగరేణి(కొత్తగూడెం): పర్యావరణ పరిరక్షణకై ప్రతీఒక్కరు కృషి చేయాలని, మట్టి గణేష్ విగ్రహాలను పూజించాలని సింగరేణి డైరెక్టర్(పా) ఎన్వీకే శ్రీనివాస్ అన్నారు. వినాయక పర్వదినాన్ని పురస్కరించుకొని సింగరేణి కార్పొరేట్ ఎన్విరాన్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆయన కేంద్ర పర్యావరణ, అటవీ, మంత్రిత్వ శాఖ డైరెక్టర్ కత్తుల తరుణ్, డైరెక్టర్ ఈఅండ్ఎం సత్యనారాయణరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం 1000 మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎన్విరాన్‌మెంట్ ఏ.మనోహర్, జీఎం ఐఆర్‌పీఎం, కవితానాయుడు, జీఎం సెక్యూరిటీ కోడూరు శ్రీనివాస్‌రావు, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

1000 విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమా...

సింగరేణి సంస్థ చేసే ప్రకటనలకు చేసే పనులకు పొంతన లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. కార్పొరేట్ ఏరియా, కొత్తగూడెం ఏరియాలో అధికారులు, కార్మికులు కలిసి సుమారు నాలుగు వేల మంది ఉంటారు. వెయ్యి మట్టి ప్రతిమలను పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని, కనీసం కంపెనీ ఉద్యోగులకైనా పంపిణీ చేయాల్సి ఉండగా, నామమాత్రంగా అది కూడా కేంద్ర పర్యావరణ అధికారి సాక్షిగా పంపిణీ చేసి, పర్యావరణ పరిరక్షణ అంటూ గొప్పలు చెబుతున్నారని కార్మికులు విమర్శిస్తున్నారు.

పోషణ్ అభియాన్ వేడుకలు ప్రారంభం



మాట్లాడుతున్న సీడీపీఓ తార

టేకులపల్లి: ఐసీడీఎస్ టేకులపల్లి ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ్ అభియాన్ వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ మేరకు టేకులపల్లిలో సూపర్‌వైజర్ అనురాధ, సులానగర్‌లో సూపర్‌వైజర్ బి.నిర్మల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ కెఎం.తార రెండు సెక్టార్లలో పాల్గొని వేడుకలను ప్రారంభించారు. పోషకాహారం, తల్లీబిడ్డల ఆరోగ్యం, ముర్రుపాల విశిష్టత, గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: పోషణ మాసోత్సవాన్ని ప్రతీ అంగన్‌వాడీ పాఠశాలలో ఘనంగా నిర్వహించాలని సీడీపీఓ అరుణ అన్నారు. సుదిమళ్ల రైతువేదికలో శుక్రవారం ఇల్లెందు ప్రాజెక్టు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 30వ తేదీ వరకు పోషణ మాసోత్సవాన్ని నిర్వహించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం అంగన్‌వాడీ పాఠశాలల వారీగా కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తల్లులు, గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మట్టి గణేష్ ప్రతిమలనే పూజించాలి



కొత్తగూడెంఅర్బన్: విగ్రహాలను పంపిణీ చేస్తున్న సీతాలక్ష్మి తదితరులు



సింగరేణి(కొత్తగూడెం): మొక్క, గణేష్ ప్రతిమలను పంపిణీ చేస్తున్న మొక్కల రాజశేఖర్



జూలూరుపాడు: మట్టి విగ్రహాలు, పత్రిని పంపిణీ చేస్తున్న అటవీ అధికారులు, సిబ్బంది

కొత్తగూడెంఅర్బన్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి ప్రతిమలను పూజించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతి ప్రతిమల పంపిణీ రామవరంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. శనివారం కూడా మట్టి గణపతి ప్రతిమలు పంచేందుకు కొత్తగూడెం మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేశారని తెలిపారు. మున్సిపల్ కార్యాలయం, పోస్టాఫీస్ సెంటర్, రైల్వే స్టేషన్ సెంటర్, రైతు బజార్ సెంటర్, గణేష్ బస్తీ, రామవరం చిన్న ఆస్పత్రి సెంటర్లలో మట్టి గణపతి ప్రతిమలు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.

పాల్వంచ: బస్టాండ్ సెంటర్‌లో గాంధీ ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలు, వ్రతకల్పము పుస్తకాలను బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రాజుగౌడ్ ఆధ్వర్యంలో స్థానికులకు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు జూపెల్లి దుర్గాప్రసాద్, తోటకూరి సాయికుమార్, శ్రావణ్, కిరణ్, రంజిత్, నవీన్, మీరావలి ప్రమోద్, ప్రవీణ్, ఉదయ్‌కృష్ణ, సదానందం తదితరులు పాల్గొన్నారు. కేఎస్‌పీ రోడ్‌లో గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షుడు రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో ఉచిత వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బానోతు ప్రవీణ్, భరత్ కుమార్, వెంకట్, అనిల్ నాయక్, ఉపాధ్యాయులు మోహన్, చిరంజీవి పాల్గొన్నారు.

పాల్వంచరూరల్: పర్యావరణాన్ని మనం రక్షిస్తే.. మనల్ని పర్యావరణం రక్షిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ అన్నారు. లక్ష్మీదేవిపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట శుక్రవారం ఎన్ఎస్ఎస్ఐ, ఏకో క్లబ్ ఆధ్వర్యంలో మట్టితో వినాయక విగ్రహాలను ప్రిన్సిపాల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వేముల కామేశ్వరరావు, డి.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి(కొత్తగూడెం): మట్టి విగ్రహాలతో సింగరేణి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు



పాల్వంచ: మట్టి ప్రతిమలు అందజేస్తున్న రమేష్ రాథోడ్



పాల్వంచరూరల్: ప్రతిమలను అందజేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మ

నవరాత్రులకు మండపాలు సిద్ధం

గణేష్ నవరాత్రులు నిర్వహించేందుకు పట్టణం, గ్రామాల్లో మండపాలను సిద్ధం చేశారు. నేటి నుంచి తొమ్మిది రోజులు వేడుకలు నిర్వహించడానికి ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేశారు. క్లాత్ డెకరేషన్, విద్యుత్ అలంకరణలతో మండపాలను సిద్ధం చేశారు. ప్రజలు ఇళ్లలో వినాయక విగ్రహాలను సిద్ధం చేసుకున్నారు. ప్రకృతి ప్రసాదించిన గరక, మాచీపత్రం, తులసి, బిల్వపత్రం, జాజి, అర్జున, సింధూర తదితర పత్రాలను కొనుగోలు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందు: ఇందిరానగర్‌లో ముస్తాబైన మండపం



సుజాతనగర్: కేశవాపురంలో...



జూలూరుపాడు: కాకర్లలో సిద్ధమైన మండపం



టేకులపల్లిలో ముస్తాబవుతున్న మండపం